



# మీ సేవలకు సలాం

## డా.ఎం.నీరజ, డా.కావ్య యాలమూడికి స్త్రీ శక్తి అవార్డులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మీ సేవలు అద్భుతం.. మీరు మహిళా సమాజానికి మార్గదర్శులు.. మిమ్మల్ని చూసి మహిళా లోకం గర్వపడుతోంది.. మహిళల శక్తి ఏంటో నిరూపించిన మీరు నిజమైన మహిళా శక్తి అంటూ పులిపాటి ప్రసాద్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈఓ డా.కావ్యచంద్ యలమూడి, మాతృశ్రీ సంతాన సాఫల్యకేంద్రం ఫెర్టిలిటీ స్పెషలిస్టు డా. ఎం.నీరజకు 'స్త్రీశక్తి అవార్డు ప్రదానం చేసిన సందర్భంగా డా.పులిపాటి ప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం నగరంలో బుధవారం మహాత్మా గాంధీ ఫౌండేషన్ పులిపాటి ప్రసాద్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫౌండేషన్ ఛైర్మన్ డా పులిపాటి ప్రసాద్ చేతుల మీదుగా డా.ఎం నీరజ, డా.కావ్యచంద్ యలమూడికి స్త్రీశక్తి అవార్డును అందించారు. కరోనా సమయములో పేదవారికి అత్యంత సేవా దృక్పదముతో వైద్యం అందించి నిరుపేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. మహిళలు కూడా అన్ని రంగంలో పురుషులతోపాటు సమచిత స్థానంలో ముందున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి, బీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగజ్యోతి, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రతాప్, కళాశాల ప్రిన్సిపల్ అరుణకుమారి మరియు అద్యపక బృంధం అమల మాధవి, శ్వేత, శ్రీలత, స్వాతి, అశ్విని, సాయి శ్రీ, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

# పొంగులేటి పర్యటన



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజక వర్గాల్లోని పలు మండలాలను సందర్శిస్తా నన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే శుభకార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.